# నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీని అదేశించిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి

**బాపట్ల,జనవరి18,ప్రభాతవార్త:** సాంప్రదాయ బద్ధంగా జరుపుకొనే పూజను అడ్డుకొని ఇళ్ళమీద దాడి చేసి రాడ్లు కత్తులు కర్రలతో దాడిచేసి భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనపై రాష్ట్ర మంత్రి అదివారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా పరుచూరు నియోజకవర్గం, ఇంకొల్లు మండలంలోని గాండ్ల గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయ ఊరేగింపులలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు తీవ్రంగా దాడికి పాల్పడిన సంఘటన గురించి జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తో జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిమాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా ఎస్పీనీ ఆదేశించారు.



# బాపట్ల జిల్లా వార్త

# నేడు ఉచిత పశువైద్య శిబిరాలు

రేపల్లె, జనవరి 18, ప్రభాతవార్త:ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ తెనాలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాంచారయ్య చెప్పారు. పశువైద్య సేవలు, పశుగర్భ కోశ వ్యాధుల చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పద్ధతిలో పశువుల యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై అవగాహన సదస్సులు జరుగుతాయని తెలిపారు. సోమవారం రేపల్లె మండలంలోని పేటేరు, బేతపూడి, నిజాంపట్నం మండలంలోని అడవులదీవి గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నాంచారయ్య వివరించారు. ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.




# నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పిజిఆర్ఎస్‌కు హాజరు కావాలి : కలెక్టర్

**బాపట్ల,జనవరి18,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి రెవెన్యూ డివిజన్ లో మరియు మండల తహాశీల్దార్ల కార్యాలయాలలో ను తహాశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని



అధికారులు తప్పకుండా తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని ప్రభుత్వ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పిజిఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్

## వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి18, ప్రభాతవార్త:** ప్రపంచ స్థాయిలో తెలుగుజాతి ఆత్మగౌరవానికి గుర్తింపు తెచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకే దక్కుతుందని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు



నక్కా ఆనందబాబు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా భట్టిప్రోలు, వెల్లటూరు గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు 9 నెలల్లోనే తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలను చైతన్యవంతులను చేసి అధికారాన్ని చేపట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పేదల సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, గృహ నిర్మాణం వంటి పథకాలను కార్యాచరణకు తెచ్చారని ఆనందబాబు గుర్తు చేశారు. అదే బాటలో కూటమి నాయకుల

సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి, జొన్నలగడ్డ విజయబాబు, మైనేని మురళీకృష్ణ, మోటూరు పుణ్యశ్రీనివాసరావు, గుత్తికొండ జ్ఞానానంద, డాక్టర్ కనగాల మధుసూధనరావు, పరుచూరి రమేష్, వై.కరుణ శ్రీనివాసరావు, వి.ఆనంద శేషుబాబు, యడ్ల జయశీలరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

## బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ

**బాపట్ల,జనవరి18 ,ప్రభాతవార్త:** తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం అని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా అదివారం పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నమ్మిన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. తెలుగువాడి విశ్వరూపం, వెండితెరపై రారాజుగా వెలుగొందార న్నారు. రాజకీయాల్లో మహానాయకుడి గారాణించిన గొప్ప వ్యక్తి తారకరామారావు అని ఆయనకొనియాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశంపార్టీని నిర్మితమైంద న్నారు. 1982లో రాష్ట్ర ప్రజల సమస్యలను



పరిష్కరించాలనే లక్ష్యంతో పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన కేవలం 8 నెలలోనే1983లో రాష్ట్ర ప్రజలు ఆయనను ముఖ్యమంత్రి పీఠం ఎక్కించారన్నారు. ఎన్టీఆర్ పాలనలో రాష్ట్రంలో పేగ బగుడు బలహీన వరా ల జీవితాలలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో పెద్ద పీఠ వేసిన వ్యక్తి కేవలం నందమూరి తారకరామారావు మాత్రమేనన్నారు. దేశంలో కిలో బియ్యన్ని పేదవారికి రూపాయికే అందించన ఘనత మాజి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు స్వీకారం చుట్టి అమలు పర్చి పేదల హృదయాలను చూరగొన్న గొప్పవ్యక్తి నందమూరి తారకరామారావు అని తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనేసూక్తిని మొదటి సారిగా రాజకీయాలకు పరిచయం చేసినమహానుబావుడన్నారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన ఎన్టీర్ చిరస్మరణీయుడన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాదికారంలో బాగస్వామ్యం కలిపించిన మనవతావాది ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్‌సిసి-ఎ సర్టిఫికెట్ పరీక్షలు

**రేపల్లె, జనవరి 18, ప్రభాతవార్త:** స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో ఆదివారం ఎన్‌సిసి–ఎ సర్టిఫికెట్ కోసం 22ఎ ఆంధ్ర బెటాలియన్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. భట్టిప్రోలు



మండలంలోని వెల్లటూరు, ఐలవరం, రేపల్లె జాన్స్, మౌంట్ ఫోర్ట్ ఉన్నత పాఠశాలలకు చెందిన 180 మంది ఎన్‌సిసి విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. దేహదారుఢ్య పరీక్షలు, మ్యాపింగ్ స్కిల్స్, గన్ రైఫిల్ షూటింగ్‌లో విద్యార్థులకు తెనాలి ఆంధ్రా బెటాలియన్ అధికారులు, కమాండర్స్ శిక్షణనిచ్చారు. అనంతరం నైపుణ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్నల్ ఉదయకుమార్, గిరిధర్ సింగ్, హవల్దార్ సోహన్ సింగ్, అశ్విని సంగారా, ఆయా పాఠశాలలకు చెందిన ఎన్‌సిసి అధికారులు, కేర్ టేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి : డాక్టర్ గణేష్

**నిజాంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నానని వైకాపా రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఆయన పర్యటించారు. గ్రామ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం జగన్మోహనరెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన కమిటీలకు సూచించారు. వైకాపా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి పాటుపడినవారికి ప్రాధాన్యత ఇస్తా న్నారు. గ్రామాలలోని పార్టీ



కార్యకర్తలకు ఆమోదయోగ్యమైనవారిని గ్రామ కమిటీలలో నియమించామని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి మదన్, మండల కన్వీనర్ యార్లగడ్డ రాంబాబు, బెజవాడ జోసఫ్, అనంత లక్ష్మి, పూర్ణచంద్రరావు, గోవిందరెడ్డి, ఆనంద్, నాగేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే రెవెన్యూ సేవలు

## కర్లపాలెం ఎమ్మార్వో ఆదర్శనీయ పాలన

**బాపట్ల,జనవరి17,ప్రభాతవార్త:**

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడంలో కర్లపాలెం తహశీల్దార్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి అర్జీదారుని సమస్యను సావధానంగా వింటూ, నిబంధనల మేరకు సత్వర పరిష్కారం చూపుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పాలనలో పారదర్శకత ప్రజా హితమే పరమావధిగా మండల పరిధిలోని భూ సమస్యలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఎక్కడా జాప్యం లేకుండా పారదర్శకమైన సేవలందిస్తున్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన వెబ్ ల్యాండ్ సమస్యలు, మ్యుటేషన్ ప్రక్రియలను క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం వేగవంతం చేస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నారు. మీ కోసం (ప్రజా ఫిర్యాదుల విభాగం) కింద వచ్చే వినతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, గడువులోగా పరిష్కరించడంలో తహశీల్దార్ చురుకుగా పనిచేస్తున్నారు. కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా, మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు. సచివాలయ సిబ్బందిని, రెవెన్యూ సిబ్బందిని సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో పాలనను పరుగులు పెట్టిస్తూ ఇద్దరి మధ్య సమన్వయకర్తగా పనిచేస్తున్నారనే చెప్పాలి. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో కూడా క్షేత్రస్థాయిలో ఉండి, బాధితులకు సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారి అంటే ఆజ్ఞలు ఇచ్చేవాడు మాత్రమే కాదు, ప్రజల కష్టాలను తీర్చే వారధి కావాలి అనే సూత్రాన్ని పాటిస్తూ తహశీల్దార్ అందిస్తున్న సేవలు ఇతర అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇలాంటి నిబద్ధత గల అధికారుల వల్ల ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# దైవభక్తితో పాటు దేశభక్తి ఉండాలి


**నగరం,జనవరి18,ప్రభాతవార్త:** దైవభక్తితో పాటు దేశభక్తి ఉండాలని బాపట్లజిల్లా బాలవికాస్ కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి అన్నారు. ఆదివారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భారతమాత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద జయంతి జనవరి12వ తేది నుండి 26వ తేది గణతంత్ర దినోత్సవం వరకు జరుగుతున్న భారతమాత పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మరక్షణకు పాటుబడాలని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ ధార్మిక సమితి ఆధారంగా భారతమాత పూజలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, యల్లావుల అంకమ్మరావు పాల్గొన్నారు.

# తెలుగు ఖ్యాతి ప్రపంచానికి చాటిని స్వర్గీయ ఎన్టీఆర్

**నిజాంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల, తెలుగు ఖ్యాతిని ప్రపంచనలుమూలలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి



స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక పాత్రలు వేసి రారాజుగా నిలిచాడన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఫైబర్‌బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి, తెదెపా పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌బాబు, పిఎసిఎస్ అధ్యక్షుడు నరేష్, పీతాసాయిబాబు, గంగరాజు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**కొల్లూరు, జనవరి 18 (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తెలుగుదేశం పార్టీ నాయకులు కుర్రా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ ప్రతి పేదవాడికి ఉండాలనే ఆశయంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు అని గుర్తు చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పిడిఎస్ రైస్, పెన్షన్ల పంపిణీ పక్కా గృహాల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. ఎన్టీఆర్ 30రూపాయల పెన్షన్‌తో ప్రారంభిస్తే అదే పెన్షన్‌ను చంద్రబాబునాయుడు రూ.4వేల వరకు పెంచారని తెలిపారు. పిడిఎఫ్ రైస్ విధానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించడంతోనే నేడు దేశ వ్యాప్తంగా ఉచిత రేషన్ పథకాలు అమలవుతున్నాయని, ఇది ఎన్టీఆర్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. ఎన్టీఆర్ బాటలో నడుస్తూ పార్టీ



కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ మళ్ళీ 164సీట్లు సాధించి అధికారంలోకి రావడం చంద్రబాబునాయుడు కృషి ఫలితమని నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయల ఎంవోయూలు జరిగాయని, రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా పరిగెడుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోనే తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్‌కు నివాళి


**రేపల్లె,జనవరి 18, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీరామారావు 30వ వర్ధంతి వేడుకలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. రైల్వేస్టేషన్, 7వ వార్డులోని ఎన్టీఆర్ విగ్రహాలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు అనగాని శివప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీ ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు



పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు మేకా రామకృష్ణ, కొమ్మూరి వెంకటేష్, కెడబ్ల్యూడి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని ముళీధరరావు, బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దుల నాగరాజు, పంతాని సాయికుమార్, దానియేలు, ఎ ం.అంకాలు, డి.నాగరాజు, జి.రామారావు, ఎస్.రమేష్, దాసరి అమరనాథ్, డాక్టర్ ఎం.రమేష్, జి.వి.నాగేశ్వరరావు, మేకా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను బలోపేతం చేయాలి

**నగరం,జనవరి18,ప్రభాతవార్త:** గ్రామాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ఆదివారం నగరం మండలంలో




చినమట్లపూడి, పెదపల్లి గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామకమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అందరికి అమోదయోగ్యమైన వ్యక్తులను కమిటి సభ్యులుగా నియమించడం జరుగుతుందన్నారు. గ్రామ పార్టీలో సభ్యులుగా పేర్ల నమోదు చేసుకోవాలని, ఫోటో, ఆధర్‌కార్డు, ఫోన్‌నంబరు వివరాలు అందించాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రహీం సాహెబ్‌కు ఘన సన్మానం

**పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త:** ఆర్టీసి కండక్టర్, కవి, గాయకుడు అయిన షేక్ రహీంసాహెబ్‌ను వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి విజయకుమార్ మాట్లాడుతూ క్లబ్ తరపున కళాకారులను సత్కరించడం, వారిలోని సృజనాత్మకతను వెలికితీయడం వంటి కార్యక్రమాలు



నిర్వహించడంతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించి పది మందికి ఆదర్శంగా నిలుస్తామన్నారు. నూతన కమిటి సభ్యులుగా అధ్యక్షుడిగా పోలిశెట్టి విజయకుమార్, కార్యదర్శిగా బెల్లంపల్లి ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా బయ్యా సురేంద్ర ఎన్నికయ్యారు. నూతన కమిటి సభ్యులను రీజియన్ ఛైర్మన్ ఆకి కిషోర్, జోన్ ఛైర్మన్ కొత్తూరు వంశీకృష్ణ, తదితరులు అభినందించారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

నిజాంపట్నం, జనవరి 18, ప్రభాతవార్తః మండలంలోని గరువుపాలెంలో కనకదుర్గ




యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు కొలసాని రాము, పోలిశెట్టి ప్రసాద్, నల్లపాటి ఎల్లయ్య, గాదె కుటుంబరావు, పులగం దుర్గాప్రసాద్, గాదె అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టి కాలనీ గ్రామపెద్ద కోనేటి కొర్రలెంకయ్య మృతి బాధాకరమని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కొలసాని రాము అన్నారు. ఆదివారం కొర్రలెంకయ్య మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రకృతితో మమేకమైన ఒక సమగ్ర జీవనశైలి ఆయుర్వేదం

**గుంటూరు కల్చరల్,జనవరి 18,ప్రభాతవార్త :** మానవుల ఆరోగ్యానికి సంబంధించిన మొట్టమొదటి శాస్త్రం ఆయుర్వేదమని, అది ప్రకృతితో మమేకమైన ఒక సమగ్ర జీవనశైలి అని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జి.రాఘవరావు అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం అన్న అంశంపై జరిగిన సభకు సీనియర్ వైద్యులు డాక్టర్ పి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ రాఘవరావు మాట్లాడుతూ ఆయుష్షుకు, జీవన విజ్ఞానానికి సంబంధించిన సమస్త విషయాలను వివరణాత్మకంగా...విశ్లేషణాత్మకంగా తెలియజేసే భాండాగారం ఆయుర్వేదమన్నారు. ఇవాళ ముఖ్యంగా ప్రబలుతున్న ఆస్తమా, మధుమేహం, రక్తపోటు, వెన్ను కీళ్ళ సమస్యలు, స్థూలకాయంతో పాటు ఎన్నో వ్యాధుల నివారణకు ఆయుర్వేద ఔషధాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి లోకేష్

పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త: మంగళగిరి నియోజకవర్గంలో అన్ని మతాలకు సమానమైన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న ఘనత విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌బాబుకే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ నాయకుడు, ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి ఒక ప్రకటనలో తెలిపారు. నారా లోకేష్‌బాబు మంత్రిగా, పార్టీ జనరల్ సెక్రటరీగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ తన నియోజకవర్గమైన మంగళగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. నియోజక వర్గంలో ఆధ్యాత్మికతను ప్రోత్సహిస్తూ హిందూ దేవాలయాలు, క్రైస్తవ చర్చిలు, ముస్లింల మసీదుల నిర్మాణాలకు ఎటువంటి జాప్యం లేకుండా అనుమతులు ఇవ్వడంలో లోకేష్‌బాబు చొరవ చూపుతున్నార న్నారు. అన్ని మతాల కార్యక్రమాలకు హాజరవుతూ, వారి వారి పండుగల్లో పాల్గొని సర్వమత సామరస్యాన్ని చాటుతున్నారన్నారు. గత నెలలో కృపా సమాజం చర్చి ప్రారంభోత్సవం లోనూ, ఈ నెల 17వ తేదీన పీర్ల



పంజా మదర్సాను సందర్శించిన విధానాన్ని ఆయన గుర్తు చేశారు. ఇటువంటి చర్యల ద్వారా లోకేష్ బాబు అన్ని మతాల, వర్గాల ప్రజల విశ్వాసాన్ని, మన్ననలను పొందుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో మరింత విశ్వాసాన్ని పొంద గలుగుతారని జోసెఫ్ మోసిగంటి చెప్పారు.

